# మందమర్రిలో కాంగ్రెస్ ఖాళీ..

- అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి బీఆర్ఎస్‌లో చేరికలు
- డబ్బుతో నాయకులను కొనగలరు కానీ ప్రజల అభిమానాన్ని కొనలేరు
- బీఆర్ఎస్ చెన్నూర్ అభ్యర్థి, ప్రభుత్వ విప్ బాల్క సుమన్



మందమర్రి వైట్‌బర్డ్ షెటిల్ కోర్టు ఆవరణలో బీఆర్ఎస్‌లో చేరిన వారితో ప్రభుత్వ విప్ బాల్క సుమన్

మందమర్రి, నవంబర్ 17: చెన్నూర్ నియోజక వర్గంలోని మందమర్రి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఖాళీ అవుతున్నది. మున్సిపాలిటీ పరిధిలోని వివిధ కాలనీలకు చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు వందలాది సంఖ్యలో రాజీనామా చేస్తూ బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. మందమర్రి పట్టణంలోని బీఆర్ఎస్ బీ1 కార్యాలయం వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డు ఎర్రగుంటపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కత్తెర్ల సంజీవ్ తన అనుచరులతో కలిసి వార్డు అధ్యక్షుడు అల్లంల ప్రభాకర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరగా పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేశ్ నేతతో కలిసి చెన్నూర్ ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రభుత్వ విప్ బాల్క సుమన్ పార్టీ కండువాలతో ఆహ్వానించారు. 15వ వార్డు స్టేషన్ రోడ్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు ముల్కాళ్ల శ్రీధర్‌తో పాటు సుమారు వంద మంది కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. 12వ వార్డు వైట్‌బర్డ్ షెటిల్ కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇటీవల బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నియోజక వర్గం నాయకుడు అందుగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరగా వారికి ప్రభుత్వ విప్ బాల్క సుమన్ కండువాలతో పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్ బాల్క సుమన్ మాట్లాడుతూ తమ్మిన్నరేండ్లలో తెలంగాణ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ అమలు జరిపిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వందలాది మంది నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. డబ్బు సంచులతో వచ్చిన వారు కేవలం అధికారం కోసమే వచ్చారని వారి మోస పూరిత హామీలను నమ్మి మోసపోవద్దన్నారు. కోటు వేసుకుని కోట్లతో వచ్చిన వారు అర్రాస్ పెట్టి కేవలం నాయకులను కొనగలరు కానీ ప్రజల అభిమానాన్ని కొనలేరని ఆయన చెప్పారు. డబ్బు ఆశ చూపడంతో కాంగ్రెస్‌లో చేరిన వారు అనుసరిస్తున్న నీతి మాలిన రాజకీయాలకు విసుగు చెంది తిరిగి స్వంత పార్టీలో చేరుతున్నారని ఆయన తెలిపారు. నాయకులతో పాటు ఓటర్లకు సైతం డబ్బులు పంచేందుకు వారు సిద్ధమవుతున్నారని వారిచ్చే డబ్బులను తీసుకుని బీఆర్ఎస్‌ను బలపరిచి కారు గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ గెలిస్తే మళ్లీ కష్టాలు తప్పవని నియోజక వర్గం మళ్లీ పదేళ్లు వెనుకబాటులకు గురవుతుందని ఆయన చెప్పారు. తన హయాంలో నియోజక వర్గంలో జరిగిన అభివృద్దిని, అందిన సంక్షేమ పథకాలను చూసి ఈ నెల 30న జరగనున్న ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి తనతో పాటు సీఎం కేసీఆర్ గెలుపుకు సహకరించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ హయాంలోనే ముస్లింకు గుర్తింపు**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే తెలంగాణలోని ముస్లీం మైనారిటీలకు ప్రత్యేక గుర్తింపు లభించిందని బీఆర్ఎస్ చెన్నూర్ నియోజక వర్గ అభ్యర్థి, ప్రభుత్వ విప్ బాల్క సుమన్ అన్నారు. మందమర్రి పట్టణంలోని ఆస్రా మసీదులో శుక్రవారం నిర్వహించిన ముస్లీం సోదరుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముస్లిం మత పెద్దలు విప్ సుమన్ ఘన స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బాల్క సుమన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మసీదులు, ఈద్గాలు, కబరస్థాన్‌ల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిందని తెలిపారు. పేద ముస్లింలను ఆదుకునేందుకు సబ్సిడీతో రుణాలను అందించిందని, ఆడ బిడ్డల వివాహాలకు షాదీముబారక్ పథకంతో ఆదుకున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని ఆయన చెప్పారు. మందమర్రి పట్టణంలోని ఈద్గాలు, కబరస్థాన్‌లలో మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు కృషి చేశానని ఆయన పేర్కొన్నారు. కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు ఎంఏ.లతీఫ్, మసీదు కమిటీ అధ్యక్షుడు గులాం, అజీజ్, మహబూబ్, నిజాం, ముస్తఫా, మజార్, ఎండీ అబ్బాస్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జే.రవీందర్, పట్టణ ఇన్‌చార్జి బత్తుల శ్రీనివాస్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, నాయకులు రాం వేణు, మద్ది శంకర్ తదితరులు పాల్గొన్నారు.



మందమర్రి ఆస్రా మసీదులో విప్ సుమన్‌ను సన్మానిస్తున్న ముస్లింలు, మత పెద్దలు

**మంగళ హారతులు, బోనాలతో స్వాగతం.**

మందమర్రి పట్టణంలోని శ్రీపతినగర్, దీపక్ నగర్‌లలో నిర్వహించిన ప్రచార ర్యాలీలకు విశేష స్పందన లభించింది. మంగళ హారతులు, బతుకమ్మలు, బోనాలతో బీఆర్ఎస్ చెన్నూర్ అభ్యర్థి, ప్రభుత్వ విప్ బాల్క సుమన్‌కు మహిళలు ఘన స్వాగతం పలికారు. స్థానిక సింగరేణి డిస్పెన్సరీ వద్ద ప్రారంభమైన ర్యాలీ శ్రీపతి నగర్, దీపక్‌నగర్ వరకు సాగింది. ఆఒక్క చాన్స్ ఇవ్వాలని కోరుతున్న కాంగ్రెస్ అభ్యర్థి వివేక్ విషం కక్కే తేలులాంటోడని నమ్మి ఓటేస్తే తేలు తరహాలోనే కుట్టి గోస పెట్టడం ఖాయమని ప్రభుత్వ విప్ బాల్క సుమన్ అన్నారు. కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు.



మందమర్రి : ప్రచార ర్యాలీలో ప్రజలకు అభివాదం చేస్తున్న ప్రభుత్వ విప్ బాల్క సుమన్

**అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓటు వేయండి**

చెన్నూర్, నవంబర్ 17: చెన్నూర్ పట్టణంలోని ప్రధాన రహదారిలో రాజీవ్‌రోడ్డు, పాత బస్టాండ్ ఏరియా, అంబేద్కర్ చౌక్, గాంధీచౌక్, మార్కెట్ ఏరియా, మంగళి బజార్ చౌరస్తా ఏరియాల్లో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా దాదాపు 500 మంది మహిళలతో పట్టణంలో భారీ ర్యాలీ తీశారు. ర్యాలీగా వెళ్లి ప్రధాన రహదారుల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజొద్దీన్, కౌన్సిలర్లు జోడు శంకర్, జగన్నాథుల శ్రీను, తుమ్మ రమేశ్, దోమ కొండ అనిల్, మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యుడు అయూబ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఖాజా ఖంరోద్దీన్, మానికరౌతు శంకర్, మాజీ సర్పంచ్ సాధనబోయిన కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు రాంలాల్ గిల్డా, పెండ్యాల లక్ష్మణ్, మేడ సురేశ్ రెడ్డి, వేముల మహేందర్, నెన్నల భీమయ్య, ఖలీల్, ఇసాక్, కొప్పుల రవి, కొప్పుల ప్రభాకర్, నయాబ్, ఆరీఫ్, తగరం అశోక్, తలారి మురళి, రామడుగు విష్ణు, కోమటిపల్లి రమేశ్, మనిశెట్టి శ్రీనివాస్, పెద్ద సంఖ్యలో మహిళలున్నారు.

**క్యాతనపల్లి మున్సిపాలిటీలో..**

రామకృష్ణాపూర్, నవంబర్ 17: క్యాతనపల్లి మున్సిపాలిటీలో 22 వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఇంటింటికీ తిరుగుతూ చెన్నూర్ అభ్యర్థి, ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం చేస్తున్నారు. 20వ వార్డులో కౌన్సిలర్ బోయినపల్లి అనిల్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచారంలో పట్టణ అధ్యక్షుడు కంభగోని సుదర్శన్‌గౌడ్. మాజీ ఎంపీటీసీ ఆత్మకూరి మహేందర్, సీనియర్ నాయకులు నీలం శ్రీనివాస్‌గౌడ్, గోపు రాజం, చిలువేరు సదానందం, మహిళా నాయకురాలు రెడ్డమ్మ, యూత్ నాయకులు వామనమూర్తి పాల్గొన్నారు.

**జైపూర్ మండలంలో..**

జైపూర్, నవంబర్ 17: అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ నాయకులు గ్రామాల్లో ప్రచారం చేస్తున్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటుగా మండలంలోని ముదిగుంట, కాన్కూర్, టేకుమట్ల, శెట్‌పల్లి గ్రామాలతో పాటుగా పలు గ్రామాల్లో ప్రచారం చేశారు. గడప గడపకూ తిరుగుతూ అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మేడి సునీత, బీఆర్ఎస్ మం డల అధ్యక్షుడు బల్మూరి అరవిందరావు, సీనియర్ నాయకులు రిక్కుల మధూకర్‌రెడ్డితో పాటు ఆయా గ్రామాలకు చెం దిన సర్పంచ్‌లు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో 200 మంది వడ్డెర కులస్తుల చేరిక**

మందమర్రి రూరల్, నవంబర్ 17 : మందమర్రి పట్టణంలోని 18 వ వార్డు ఒర్రెగడ్డలో సుమారు 200 వందల మంది వడ్డెర కులస్తులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ప్రభుత్వ విప్ బాల్క సుమన్ పార్టీ కండువా కప్పిం పార్టీలోకి ఆహ్వానించారు.



జైపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



రామకృష్ణాపూర్ : 20వ వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

## ‘బీజేపీని భూ స్థాపితం చేస్తాం’

బెల్లంపల్లి, నవంబర్ 17: ఎస్సీ వర్గీకరణ చేస్తే బీజేపీని భూస్థాపితం చేసి ప్రధాని మోదీకి మాలల సత్తా ఏంటో దేశవ్యాప్తంగా చూపిస్తామని మాల ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ జీ చెన్నయ్య హెచ్చరించారు. పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీ కుల రాజకీయాలు మానుకోవాలని డిమాండ్ చేశారు. ఏ, బీ, సీ, డీ వర్గీకరణ చేస్తామని మాయమాటలు చెబుతూ ఎన్నికల్లో లబ్ధిపొందాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, రమేశ్, శ్రీధర్, సత్యనారాయణ, జిల్లా నాయకులు కుంబాల రాజేశ్, కాసర్ల యాదగిరి తదితరులున్నారు.

## కుమ్రం భీం వర్ధంతి

కాసిపేట, నవంబర్ 17 : కాసిపేట మండలంలోని కొండాపూర్ యాపలో శుక్రవారం కుంరం భీం 83వ వర్ధంతిని ఆదివాసీ సేన ఆధ్వర్యంలో ఆదివాసీ సాంప్రదాయ మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ సాంప్రదాయ నృత్యాలతో డప్పుల్ల చప్పుళ్లతో ర్యాలీగా వచ్చి పూజలు చేసి కుమ్రం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు మడావి గంగారాం, పటేల్ మడావి రాము, రాయిసెంటర్ అధ్యక్షుడు మెస్రం మహదు, ఉపమేడి కుమ్రం జనార్దన్, తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి సోయం జంగు, ఆదివాసీ సేన మండలాధ్యక్షుడు మడావి వెంకటేశ్, తుడుందెబ్బ అధ్యక్షుడు సంద్ర భూమయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ పెంద్రం శంకర్, ప్రధాన కార్యదర్శి సిడం గణపతి, ఉపాధ్యాక్షుడు పెంద్రం ప్రభాకర్, కోశాధికారి ఆత్రం సంజీవ్, ఉయిక మోతీరాం పాల్గొన్నారు.

## గంజాయి స్వాధీనం

బెల్లంపల్లిరూరల్, నవంబర్ 17: బెల్లంపల్లి పట్టణంలోని కూరగాయల మార్కెట్ ప్రాంతంలో శుక్రవారం మధ్యాహ్నం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా పోలీసులను చూసి పారిపోతున్న మహమ్మద్ తాజ్ (21)ను పట్టుకొని తనిఖీ చేయగా అతని వద్ద 140 గ్రాముల గంజాయి లభించినట్లు వన్ టౌన్ సీఐ బన్సీలాల్ తెలిపారు. బల్లార్ష నుంచి తక్కువ ధరకు గంజాయి తీసుకువచ్చి ఇక్కడి యువకులకు ఎక్కువ ధరకు అమ్ముతున్నట్లు తమ విచారణలో అంగీకరించినట్లు సీఐ తెలిపారు. పంచనామా నిర్వహించి మహమ్మద్ తాజ్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

## ఓపెన్ ప్రవేశాలకు గడువు పెంపు

దండేపల్లి, నవంబర్17: ఓపెన్ పదవ, ఇంటర్‌లలో చేరేందుకు ఈ నెల 30వరకు గడువు పెంచినట్లు దండేపల్లి ఉన్నత పాఠశాల సమన్వయకర్త బీసగోని శంకర్‌గౌడ్, సహాయ సమన్వయకర్త సంఘర్స్ రాజేశ్వర్‌రావు తెలిపారు.గత నెల 13లోగా ప్రవేశాలు ముగిసినప్పటికి స్పెషల్ డ్రైవ్‌గా ఈనెల 30 వరకు ప్రవేశాలకు అనుమతించినట్లు తెలిపారు.ప్రవేశం పొందే అభ్యాసకులు నిజధృవీకరణ పత్రాలతో మీసేవా,టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాలలో ఫీజు చెల్లించి రసీదు పొందాలన్నారు. మరన్ని వివరాలకు సెల్ నంబర్ 8309769067లో సంప్రదించాలన్నారు.

## నేటి నుంచి సెపక్‌తక్రా పోటీలు

మంచిర్యాల అర్బన్, నవంబర్ 17 : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెపక్ తక్రా జిల్లా జట్టును ఎంపిక చేసినట్లు ఎస్‌జీఎఫ్ సెక్రటరీ పరిమళ వెల్లడించారు. వీరు ఈ నెల 18వ తేదీ నుంచి 20వ తేదీ వరకు మహబూబాద్‌లోని నెల్లి కోడూర్ ప్రభుత్వ పాఠశాలలో జరిగే రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ పోటీల్లో పాల్గొంటారన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన జిల్లా జట్టును డీఈఓ యాదయ్య, పీఈటీలు రేణి రాజయ్య, ఇందిరా, వామన్, శారద తదితరులు అభినందించారు.